**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 27 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**THANGALLAPELLI MAHESH & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-2. BONKURI RAGHU, S/o. B. ANANDAM,** H.No. 73-37, 3rd Zone, 7th Ward, Kalyanikhani, Mandamarri, Dist: Mancherial.
**O-4. GAJULA SWAMY, S/o. CHINNAIAH,** H.No. 26-6-37, Radagambala Basthi, Bellampalli, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 37 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**BASANI SANTHOSH & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-2. ARIGALA ABHINAV, S/o. RAVINDER,** H.No. 23-187/7, Chunnambatti Wada, Mancherial.
**O-7. ARIGALA RAVINDER, S/o. NARSINGA RAO,** R/o. Flat No. 101, Abhi Enclave, Radhika Apartment, Hi-tech City, Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 18 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**VEERAMALLA VENKATESHWAR RAO & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-4. BONAGIRI RAJESHWAR RAO, S/o. RANGA RAO,** H.No. 20-238/1, Yedla Wada, College Road, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 26 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**BANDARI KUMARA SWAMY & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-6. THOKALA NARAYANA, S/o. YELLAIAH,** H.No. 1-24/A, Post & Mdl: Vemana Palli, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 7 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**MIDIDODDI SRIKANTH & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-5. PAPPALA SWAMY, S/o. CHANDRAIAH,** H.No. 16-58, Ganesh Nagar, RK-6, Srirampur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 40 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**JANAGAMA LATHA & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-4. KOLA SAMMAIAH, S/o. POCHAMALLU,** H.No. 8-83/1, Vidya Nagar, Naspur Colony, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

## మానవ హక్కుల మండలి కమిటీ

జైపూర్, అక్టోబర్ 18 : జాతీయ మానవహక్కుల మండలి మంచిర్యాల జిల్లా కమిటీని శుక్రవారం జాతీయ అధ్యక్షుడు ఐలవేన శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు గుగులోతు బాలజీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొల్లంపల్లి నాగరాజుగౌడ్, ప్రధానకార్యదర్శిగా తోట రాజశేఖర్, జిల్లా కన్వీనర్‌గా భూక్యా సంతోష్, జిల్లా కో–ఆర్డినేటర్‌గా బల్ల శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాళ్లపల్లి రాజ్‌కుమార్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా నేరెళ్ల శ్రీనివాస్‌గౌడ్, బోయిని శ్రీనివాస్, చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షుడిగా కొమ్ము కుమారస్వామి ఎన్నికయ్యారు.

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 15 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**KONDRA RAMA & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-6. CHITTIMALLA NEELAIAH, S/o. MOJES,** H.No. 26-3-101, Radagambala Basthi, Bellampalli, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 32 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**PULI CHAITANYA SRAVANTHI & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-1. PULI CHAITANYA SRAVANTHI, W/o. G. SRIDHAR,** H.No. 19-479/2, Teachers Colony, Ram Nagar, Road No. 4, Mancherial.
**O-4. ABOTHU SUJATHA, W/o. K. RAMESH,** H.No. 11-60, Gandhi Nagar, CCC, Naspur, Dist: Mancherial.
**O-7. THATIKONDA SATYANARAYANA, S/o. RAMAIAH,** H.No. 15-140, Vinayaka Basthi, CCC, Naspur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 11 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**MAHMMED CHAND PASHA & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-3. SHAIK HYMATH PASHA, S/o. SHAIK MOULABAKASH,** H.No. 20-2-131, Station Road Colony, Bellampalli, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 4 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**MOHAMMED CHAND PASHA & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-3. SHAIK HYMATH PASHA, S/o. SHAIK MOULABAKASH,** Qr.No. D-76/A, Station Road Colony, Bellampalli, Dist: Mancherial.
**O-4. MOHAMMAD SHABBIR, S/o. MOHAMMAD AMAR,** H.No. 12-167, Gouthami Nagar, Mancherial, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

**BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT: KARIMNAGAR**
ARB.No. 33 of 2024
**Between:-**
**M/s. Margadarsi Chit Fund Private Limited,** Ramagundam. **...Disputant**
**AND**
**SIMHARAJU KRISHNA MURTHY & Others** **...Opponents**

**NOTICE**

To,
**O-2. AKULA GANGAIAH, S/o. MALLAIAH,** Qr.No. ND-1949, Nagarjuna Colony, CCC, Dist: Mancherial.
**O-4. THATI VENKAIAH, S/o. BOJJAIAH,** H.No. 18-182, RK-6 Huts, Srirampur, Mdl: Naspur, Dist: Mancherial.

Take notice that the above Dispute is filed against you and others for recovery of money. In the past you have been issued summon, but you have failed to receive the same. The above Dispute is posted on **22-11-2024** for your appearance. On that day you have to appear in person at 10:30 am before The Deputy Registrar referred above. Other-wise the case will be decided ex-parte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KARIMNAGAR.**

# బాల్క సుమన్ జన్మదిన వేడుకలు



చెన్నూర్‌లో చీరలను పంపిణీ చేస్తున్న 4వ వార్డు కౌన్సిలర్ రేవెల్లి మహేశ్



కోటపల్లి : పారుపల్లిలో కేక్ తినిపిస్తున్న బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్



చెన్నూర్ రూరల్ : అంగ్రాజ్‌పల్లిలో వేడుకల్లో పాల్గొన్న బీఆర్‌ఎస్ నాయకులు

చెన్నూర్, అక్టోబర్ 18 : బీఆర్‌ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ప్రభుత్వ విప్, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ జన్మదిన వేడుకలను చెన్నూర్‌లో శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఐబీ దర్గా వద్ద కేక్ కట్ చేసి, స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. సత్యసాయి వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, జగన్నాథుల శ్రీనివాస్, తుమ్మ రమేశ్, జోడు శంకర్, దోమకొండ అనిల్, బీఆర్‌ఎస్ నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, అరీఫ్, జడల మల్లేశ్, రవీందర్, భారతి, ముత్యాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని 4వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకులతో కలసి కౌన్సిలర్ రేవెల్లి మహేశ్ కేక్ కట్ చేశారు. అనంతరం మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇక్కడ బీఆర్‌ఎస్ నాయకులు మేడ సురేశ్‌రెడ్డి, రాజారాం, భారతి, మహిళలు పాల్గొన్నారు.

**సుమన్‌ను కలసిన నాయకులు..**

చెన్నూర్ మండలానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్‌ను కలిసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ మండలాధ్యక్షుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, రైతు బంధు సమితి మండల మాజీ కన్వీనర్ రత్న సమ్మిరెడ్డి, నాయకుడు అయిత సురేశ్‌రెడ్డి పుష్ప గుచ్చం అందించారు.

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 18 : మండలంలోని అంగ్రాజ్‌పల్లిలో చెన్నూర్ మాజీ ఎంపీపీ మంత్రి బాపు, మాజీ జడ్పీటీసీ మోతె తిరుపతి ఆధ్వర్యంలో కుక్ కట్ చేశారు. అనంతరం స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నగావత్ శ్రీనివాస్, నాయకులు రత్న సమ్మిరెడ్డి, అయిత సురేశ్ రెడ్డి, మాడ మాధవరెడ్డి, తాటి రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

కోటపల్లి, అక్టోబర్ 18 : కోటపల్లి మండలంలో పారుపల్లి గ్రామంలో బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారిశెట్టి విద్యాసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో మాజీ వైస్ ఎంపీపీ వాల శ్రీనివాస్ రావు, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎరి నాగుల ఓదెలు, స్థానిక నాయకులు కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలో ఎనలేని అభివృద్ధి చేసిన ఘనత బాల్క సుమన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొట్టె నారాయణ, రాళ్లబండి శ్యామ్, పూరెళ్ల సతీశ్, దుర్గం కృష్ణదాస్, పిల్లి సమ్మయ్య, తిరుపతి రావ్, ఆసంపల్లి సంపత్, కడార్ల ధనంజయ్, మారిశెట్టి మల్లయ్య, కామ శ్రీనివాస్, గుగ్లోత్ బాపు, సాదిక్, పూరెళ్ల మహేశ్, రంగు రాజేశ్, తాళ్లపల్లి బాపు, ప్రదీప్ పాల్గొన్నారు.

జైపూర్, అక్టోబర్ 18 : జైపూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం జైపూర్ పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ మేడి సునిత, పార్టీ మండలాధ్యక్షుడు అరవిందరావు, ప్రధాన కార్యదర్శి సురేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు రిక్కుల మధూకర్‌రెడ్డి, ఆర్నె సమ్మయ్య, జాడి ఏసయ్య, మేడి తిరుపతి, బడుగు రవి, జగన్‌గౌడ్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 18 : నస్పూర్‌కాలనీ టీబీజీకేఎస్ కార్యాలయం వద్ద యూనియన్ ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టం లక్ష్మణ్, నాయకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పానుగంటి సత్తయ్య, గొర్ల సంతోష్, గోపతి మల్లేశ్, తౌటి నరేశ్, వెంకట్‌రెడ్డి, జంగ తిరుపతిరెడ్డి, జంగ సంతోష్‌రెడ్డి, సల్మాన్, ప్రణయ్, పానుగంటి తిరుపతి, హరీశ్, దుర్గం రవి, రామిటెంకి మల్లయ్య, చట్ల రమేశ్, తొర్రం శ్రీకాంత్, బేర సత్యం, సందీప్, చెరుకు సాయి పాల్గొన్నారు.

మందమర్రి, అక్టోబర్ 18 : మందమర్రి పట్టణంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు కేక్‌కట్ చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ ఆలయంలో 9వ వార్డు కౌన్సిలర్, బీఆర్‌ఎస్ నాయకుడు పారుపల్లి తిరుపతి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలతో కలసి కేక్‌కట్ చేసి, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మందమర్రి పట్టణాధ్యక్షుడు జే రవీందర్, టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఓ రాజశేఖర్, బోరిగం వెంకటేశ్, మేడిపల్లి మల్లేశ్, చిన్న మహబూబ్, లక్ష్మణ్, బెల్లం అశోక్, కనకం రవీందర్, ఓదెలు, వెంకటేశ్, భూపెల్లి కనకయ్య, సీసెల్లి సాగర్, రామకృష్ణాపూర్ పట్టణాధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, శివ, రవీందర్, కుమార్, నరేశ్, రవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, అక్టోబర్ 18 : బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు బడికెల శ్రావణ్ ఆధ్వర్యంలో బెల్లంపల్లి వంద పడకల దవాఖానలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ యువజన అధ్యక్షుడు సబ్బని అరుణ్‌కుమార్, నాయకులు మద్దెల గోపి, పడిమల్ల చంద్రశేఖర్‌ర, ఆడెపు అరుణ్, నితీశ్, రోషణ్, సుధీర్, సుమంత్, బబ్బు, వంశీ పాల్గొన్నారు.



జైపూర్ మండల కేంద్రంలో..



సీసీసీ నస్పూర్ : నస్పూర్‌లో టీబీజీకేఎస్ నాయకులు



మందమర్రిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## జిల్లా పెన్సింగ్ జట్ల ఎంపిక

శ్రీరాంపూర్, అక్టోబర్ 18 : ఉమ్మడి జిల్లా పెన్సింగ్ అసోసియేషన్, స్కూల్ గేమ్స్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియం సీఈఆర్ క్లబ్‌లో రెండురోజులపాటు సాగిన అండర్–14, 17 పెన్సింగ్ జిల్లా బాలబాలికల జట్ల ఎంపిక పోటీలు శుక్రవారం ముగిశాయి. జిల్లా అధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, పాఠశాలల క్రీడా సంఘం కార్యదర్శి ఫణిరాజా ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కోశాధికారి కనపర్తి రమేశ్, పెన్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆవునూరి మహేశ్, సభ్యులు అనిల్, వెంకటేశ్, కిషోర్, పీఈటీలు రాజేందర్, దేవేందర్, కుమార్ జిల్లా జట్టును ఎంపిక చేశారు. అండర్–14 విభాగం (బాలికల) బాలికల జట్టులో నిక్షిత, సనా, క్షేత్ర, వైష్ణవి, లావణ్య, సుహానా, హిమా నీరెడ్డి, ఆరాధ్య, యోగిత, నిత్యాశ్రీ, శ్రీవల్లి, టీ వైష్ణవి, విష్ణుప్రియ, ఐషా.., బాలురులో రిత్విక్‌రెడ్డి, సిద్ధార్థ, అయాన్‌ఖాన్, సాయి యశ్వంత్, అర్షిత్, రిషీచరణ్, శ్రీనివాస్, కపూర్ణసాయి, చరణ్, సాత్విక్, ఆదిత్య, మణిదీక్షిత్.., అండర్ 17 బాళికల జట్టులో వెన్నెల, శ్రావ్య, అర్చన, సమోజ్‌వాలా, ఐశ్వర్య, జ్యోతి, సాయిస్మృతిక, దీక్షిత, వైష్ణవి.., బాలుర విభాగంలో రాజ్, హర్షవర్ధన్, జశ్వంత్, మణీశ్, రోషన్, వెంకటసాయి, అశ్విత్, సిద్ధార్థ్, సాత్విక్, అనికేత్, సంజయ్, రాజేందర్, హన్షిత్, మణిదీక్షిత్ ఎంపికయ్యారు.

## పత్తి సాగు క్షేత్ర సందర్శన

బెల్లంపల్లి, అక్టోబర్ 18 : బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం, నాగపూర్ జాతీయ పత్తి పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని మాల గురిజాల గ్రామంలో శాస్త్రవేత్తలు అధిక సాంద్రత పత్తి సాగుపై క్షేత్ర సందర్శన చేశారు. రైతులు దుర్గం సుమన్, కలాలి సంతోష్ చేస్తున్న సాగులో వారి అనుభవాలు, తలెత్తిన సమస్యలను తెలుసుకున్నారు. అధిక సాంద్రత సాగు ప్రాముఖ్యత గురించి రైతులకు సమగ్రంగా వివరించారు. నాగపూర్ శాస్త్రవేత్త సునీల్ మహాజన్, శాస్త్రవేత్తలు తిరుపతి, నాగరాజు, సంతోష్, ప్రియాంక, శైలజ, అనిల్ పాల్గొన్నారు.

## దరఖాస్తు గడువు పొడిగింపు

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 18 : అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం కింద విదేశాల్లో ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకునేందుకు గడువు పొడిగించినట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి సజీవన్ శుక్రవాం ఒక ప్రకటనలో తెలిపారు. 29వ తేదీలోగా https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచచించారు.

## మెరుగైన విద్యనందించాలి

బెజ్జూర్, అక్టోబర్ 18 : నూతన ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని ఎంఈవో సునీత సూచించారు. మండల కేంద్రంలోని స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో శుక్రవారం ఉపాధ్యాయులకు ఆమె శిక్షణ కల్పించారు. 47 మంది ఉపాధ్యాయులు వచ్చినట్లు తెలిపారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుట్టుమిషిన్ల పంపిణీ

తిర్యాణి, అక్టోబర్ 18 : మండలంలోని ఏదులపాడ్ పంచాయతీ పరిధి పాటర్‌గూడ, దోన్ల గ్రామాల్లోని గిరిజన మహిళలకు ఔట్‌రిచ్ మ్యాప్ మంచిర్యాల ఆధ్వర్యంలో శుక్రవారం సబ్సిడీపై కుట్టు మిషిన్లు పంపిణీ చేసినట్లు సంస్థ అధ్యక్షుడు కారోలిన్ తెలిపారు. 20 మందికి 5 నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అందులో 16 మందికి మిషిన్లతో పాటు, సరిటఫికెట్లు కూడా అందజేసినట్లు చెప్పారు. కార్యదర్శి అశోక్, సంస్థ కోఆర్డినేటర్లు ప్రమోద్, స్టీవెన్, లలిత, గ్రామ పటేళ్లు మోతీరాం, గోపాల్ పాల్గొన్నారు.

## స్థానికులకు ఉద్యోగాలు కల్పిస్తాం

కాగజ్‌నగర్, అక్టోబర్ 18 : కాగజ్‌నగర్ పట్టణంలోని ఎస్పీఎం పేపర్ మిల్లులో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తప్పకుండా స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి న్యాయం చేస్తామని బీఆర్‌ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురే శ్యాంరావు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. 70 శాతం స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనలు నాయకులు ఎందుకు అమలు చేయడంలేదని ప్రశ్నించారు. స్థానిక ప్రజా సమస్యలపై దృష్టి మళ్లించేందుకు, నిరుద్యోగులను తప్పుదోవ పట్టించేందుకే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మోయిన్, మాజీ కౌన్సిలర్ నక్క మనోహర్, దాసరి నరేందర్, మారపాక శోభన్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందజేయాలి

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 18 : ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అందజేయాలని రాష్ట్ర అధ్యక్షుడు రాం మోహన్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కుమ్రం భీం చౌరస్తా నుంచి కలెక్టరేట్ వరకు శుక్రవారం భారీ ర్యాలీ తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించి, అన్ని సంక్షేమ పథకాలను కార్మికులకు అందించాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వవద్దని, దానివల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముంజం శ్రీనివాస్, అధ్యక్షుడు రాజేందర్ జిల్లా కమిటీ సభ్యులు వెలిశాల కృష్ణమాచారి, యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలకిషన్, అశోక్, జిల్లా కమిటీ సభ్యులు కమలాకర్, రాములు, రవి, షైక్ గౌస్ బాబా, మధు, విలాస్, వెంకటేశ్ పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

పెంచికల్ పేట్, అక్టోబర్ 18 : మండలంలోని గొంట్లపేట్ గ్రామానికి చెందిన సాధు విజయకు మంజూరైన రూ.28,500 సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు సహకారంతో శుక్రవారం బీజేపీ నాయకులు అందజేశారు. మండలాధ్యక్షుడు జునుగరీ మధూకర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి గణపురం నగేశ్, నాయకులు గణపురం వెంకన్న, జునుగరి ప్రభాకర్, చిలువేరు భాస్కర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదుపు తప్పి లోయలో పడ్డ కారు

మందమర్రి, అక్టోబర్ 18 : ప్రమాదవశాత్తు కారు అదుపు తప్పి లోయలో పడ్డ సంఘటన శుక్రవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని అమరవాది చెరువు సమీపంలో చోటు చేసుకున్నది. రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన కిరణ్ శ్రీరాంపూర్ నుంచి వస్తుండగా, చెరువు సమీపంలో కారు అదుపు తప్పి రోడ్డు పక్కన గల విద్యుత్ స్థంబాన్ని ఢీ కొట్టింది. ఆ తర్వాతో లోయలో పడిపోయింది. కారులో ఉన్న వ్యక్తి సురక్షితంగా బయటపడ్డాడు.

## ముగిసిన నామినేషన్లు

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, అక్టోబర్ 18 : పద్మశాలీ సంఘం ఆసిఫాబాద్ పట్టణ ఎన్నికల నిర్వహణలో భాగంగా చేపట్టిన నామినేషన్లు శుక్రవారంతో ముగిశాయి. అధ్యక్ష పదవికి 2 నామినేషన్లు (అనుమాండ్ల శ్రీకాంత్, కోమటిపల్లి లింగయ్య) రాగా, ప్రధాన కార్యదర్శికి రెండు (అల్లే శ్రీకాంత్, జంజిరాల సంజీవ్) నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల నిర్వహణ సభ్యులు చెన్నూరి ప్రకాశ్, భోగ మధుకర్, హనుమండ్ల రవీందర్ తెలిపారు. గతంలో ప్రకటించిన ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికలు జరుగనున్నట్లు వివరించారు.

## విద్యార్థుల్లో కళలను వెలికితీయాలి

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 18 : విద్యార్థుల్లో దాగి ఉన్న కళలను వెలికితీయాలని విద్యాశాఖ క్వాలిటీ కోఆర్డినేటర్ ఉప్పులేటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జిల్లాస్థాయి కళా ఉత్సవ్ పోటీలకు హాజరై, వివిధ పాఠశాలల విద్యార్థులకు గాత్ర గానం, సంగీత వాయిద్యాలు, విజువల్ ఆర్ట్స్, సంప్రదాయ కథలు చెప్పడం, చిత్రలేఖనం, డ్రామా తదితర 6 అంశాలపై పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరు నవంబర్ 1న జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోస్టర్లు విడుదల

దండేపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని తాళ్లపేట పీహెచ్‌సీలో పాలియేటివ్ సేవా కేంద్రం పోస్టర్లను శనివారం వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తల సమక్షంలో విడుదల చేశారు. ప్రాణాంతక వ్యాధుల బారిన పడ్డ రోగులతో పాటు, వారి కుటుంబాలక భరోసా కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆలన పేరిట పాలియేటీవ్ సేవా కేంద్ర పని చేస్తున్నదన్నారు. గ్రామాల్లో ఆశ కార్యకర్తలు ఈ సేవలపై అవగాహన కల్పించాలని సూచించారు.

## వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

దండేపల్లి/జన్నారం, అక్టోబర్ 18 : జన్నారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యంపై శుక్రవారం విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. జిల్లా ప్రభుత్వ దవాఖాన వైద్యుడు, ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు సునీల్ అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి కరుణాకర్, అధ్యాపకులు బాపురావు, రవీందర్, మోహన్, దేవేందర్, సాయికుమార్, కుమారస్వామి, శశికళ, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీని ముట్టడిస్తాం

బెల్లంపల్లి, అక్టోబర్ 18 : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం విడుదల చేయకపోతే ఎమ్మెల్యే, ఎంపీల ఇళ్లతో పాటు, అసెంబ్లీని ముట్టడిస్తామని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బెల్లంపల్లిలో విద్యార్థులతో కలిసి శాంతియుత ర్యాలీ తీశారు. తిలక్‌స్టేడియం నుంచి పాత బస్టాండ్, బజార్ ఏరియా మీదుగా కాంటా చౌరస్తా వరకు ర్యాలీ సాగింది. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాల చేశారు. ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దీపక్‌కుమార్, ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు అల్లిసాగర్, ఎఐఎఫ్‌డీవై జిల్లా కార్యదర్శి పసులేటి వెంకటేశ్, ఎన్‌సీపీ జిల్లా అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## పలు చోట్ల ప్రారంభోత్సవాలు

నెన్నెల, అక్టోబర్ 18 : నెన్నెల మండలంలో శుక్రవారం పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రారంభించారు. ఐకేపీ ద్వారా మహిళా శక్తి కింద ఇచ్చిన నిధులతో మెడికల్ షాపు, వ్యవసాయ పరికరాల దుకాణం, పచ్చళ్ల తయారీ దుకాణాలను ప్రారంభించారు. నందులపల్లి, ఘన్‌పూర్, ఆవుడంలో పాఠశాల ప్రహరీల పనులకు కొబ్బరికా కొట్టారు. చిత్తాపూర్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కలెక్టర్ కుమార్ దీపక్, ఆర్డీవో హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్, ఏపీఎం విజయలక్ష్మి, కాంగ్రెస్ అధ్యక్షుడు గట్టు మహేశ్, హరీశ్ గౌడ్, తోట శ్రీనివాస్, తిరుపతి రెడ్డి, తారాచంద్, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు చేపట్టాలి

హాజీపూర్, అక్టోబర్ 51 : గ్రామాల్లో నిత్యం పారిశుధ్య పనులు చేపట్టాలను మంచిర్యాల డీపీవో వెంకటేశ్వర్ రావ్ అన్నారు. మొబైల్ యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా శుక్రవారం హాజీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. పారిశుధ్య పనులు, సెగ్రిగేషన్ షెడ్‌ను పరిశీలించారు. అనంతరం డీపీవో మాట్లాడుతూ.. గ్రామంలో నిత్యం పారిశుధ్య పనుల నిర్వహణతో పాటు, ఇంటి పన్నులను నెలాఖరులోగా పూర్తిగా వసూలు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఎంపీవో ఉమర్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజుతో పాటు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## హద్దు రాళ్ల తొలగింపు

మందమర్రి, అక్టోబర్ 18 : క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్ నగర్ శివారులో గల సర్వే నంబర్7లో అక్రమంగా ఏర్పాటు చేసిన హద్దురాళ్లను శుక్రవారం మున్సిపల్, రెవెన్యూ అధికారులు తొలగించారు. కమిషనర్ మురళీ కృష్ణ, మందమర్రి తహసీల్దార్ సతీశ్ కుమార్ సిబ్బందితో పోలీసు బందోబస్తు నడుమ వాటిని తీసివేశారు. వారు మాట్లాడుతూ.. అసైన్డ్ భూమిలో ప్లాట్లు ఏర్పాటు చేయడం సరికాదన్నారు. ఆ భూములు సాగు చేసేందుకు తప్ప వేరే ఇతర అనుమతులు లేవని వారు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోటపల్లి, అక్టోబర్ 18 : చెన్నూర్ 133 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా చెన్నూర్‌తో పాటు కోటపల్లి, భీమారం, వేమనపల్లి మండలాలకు శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో డీఈ ఖైజర్, ఏఈవో బాలకృష్ణ, కోటపల్లి ఏఈ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం ఉంటుందని, నాలుగు మండలాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

హాజీపూర్, అక్టోబర్ 18 : మండలంలోని గుడిపేటలోని 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రంలో మరమ్మతుల కారణంగా గుడిపేట, నంనూర్, చందనాపూర్, ముల్కల్ల గ్రామాలకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ ఖైసర్, ఏడీఈ మోహన్ రెడ్డి తెలిపారు.

తాండూర్, అక్టోబర్ 18 : తాండూర్, రేచిని సబ్ స్టేషన్లలో మరమ్మతులు కారణంగా బోయపల్లి, చౌటపల్లి, తాండూర్, ఐబీ, కొత్తపల్లి, రేపల్లివాడ, మాదారం, కాసిపేట, చంద్రపల్లి, ద్వారకాపూర్, అబ్బాపూర్, బెజ్జాల, నర్సాపూర్, రేచిని, అచ్చలాపూర్, గోపాల్‌నగర్, కొమ్ముగూడెం, అన్నారం గ్రామాల్లో ఉదయం 9 నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జాన్ తెలిపారు.

వేమనపల్లి, అక్టోబర్ 18 : చెన్నూర్ 132కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మండలంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అధికారులు తెలిపారు.

కాగజ్‌నగర్, అక్టోబర్ 18 : కాగజ్‌నగర్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కాణంగా పట్టణంలోని వివిధ కాలనీల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆ శాఖ ఏఈ కమాలాకర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీసీసీ నస్పూర్, అక్టోబర్ 18 : నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో విద్యుత్ అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈ ఖైసర్, ఏడీఈ మోహన్‌రెడ్డి తెలిపారు. నస్పూర్ 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9.30 నుంచి 11 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

**బదిలీ అధికారికి సన్మానం..**

విద్యుత్ శాఖ సాధారణ బదిలీల్లో భాగంగా నస్పూర్ విద్యుత్ శాఖ అధికారి రాంమూర్తి మంచిర్యాల మీటర్ విభాగానికి బదిలీ అయ్యారు. బెల్లంపల్లి డివిజన్ విద్యుత్ శాఖ కార్యాలయంలో ఏఈగా పనిచేస్తున్న జీ శ్రీనివాస్ నస్పూర్‌కు బదిలీపై వచ్చారు. ఇద్దరు అధికారులను నస్పూర్ విద్యుత్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది సన్మానించారు.

## ఒకరి ఆత్మహత్య

వాంకిడి, అక్టోబర్ 18 : మండలంలోని ఖమాన గ్రామానికి చెందిన మస్నే రావుజీ (45) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వాంకిడి ఏఎస్ఐ పోషెట్టి తెలిపిన వివరాల ప్రకారం.. రావుజీ వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా మద్యానికి బానిసై, పని మానేశాడు. దీంతో విరక్తి చెంది గురువారం అర్ధరాత్రి పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆసిఫాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కాగా, పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు ఏఎస్ఐ తెలిపారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

వాంకిడి, అక్టోబర్ 18 : పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవిడపు ప్రణయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో పోటీ చేయనున్న అల్ఫోర్స్ సంస్థల అధినేత నరేందర్ రెడ్డికి మద్దతుగా బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం వాంకిడి మండలం బెండార గ్రామ సమీపంలోని డిగ్రీ కళాశాలలో ఉచిత ఎన్‌రోల్‌మెంట్ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు బొట్టుపల్లి సాయికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ కనకయ్య, అధ్యాపకులు విలాస్, మల్లేశం, స్వామి, రామచందర్, కవిత తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చింతలమానేపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని కేతిని–గూడెం ప్రధాన రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గూడెం గ్రామానికి చెందిన రాంటెంకి శంకర్ (45) మృతిచెందిట్లు ఎస్ఐ ఇస్లావత్ నరేశ్ తెలిపారు. కేతిని వైపు నుంచి గూడెం వెళ్తున్న క్రమంలో బైకు అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రగాయాలవడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్‌లోని దవాఖానకు తరలిస్తుండగా, మార్గమధ్యంలో మృతి చెందాడు. భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కోర్టు భవన నిర్మాణం పరిశీలన

బెల్లంపల్లి, అక్టోబర్ 18 : మండలంలోని కన్నాల జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేస్తున్న బెల్లంపల్లి జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవన నిర్మాణ పనులను శుక్రవారం మంచిర్యాల జిల్లా జడ్జి శ్రీనివాస్ సందర్శించారు. నిర్మాణ పనులు ఎక్కడి వరకు వచ్చాయని సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గదులు, కోర్టు హాలు, ఇతర నిర్మాణ గదులను పరిశీలించారు. త్వరలోనే కోర్టు భవనాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముఖేశ్, బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## గుడుంబా పట్టివేత

మందమర్రి, అక్టోబర్ 18 : మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఊరు మందమర్రి రైల్వేట్రాక్ సమీపంలో అక్రమంగా గుడుంబా రవాణా చేస్తున్న కాసిపేట మండలం మామిడిగూడెంకు చెందిన లావుడ్య వినోద్, చెన్నూర్ మండలం లంబాడిపల్లికి చెందిన నగావత్ రాజశేఖర్‌ను శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వారినుంచి బైక్‌తో పాటు 200 ప్యాకెట్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, తదుపరి చర్యల నిమిత్తం మందమర్రి పోలీసులకు అప్పగించారు.